Ranga Rao

త్రిప్పిపంపిన వజ్రం!

వాణిశ్రీ

ట్రైన్ కదిలిన తర్వాత దాదాపు పరుగెత్తుతూ వచ్చి ఎక్కింది ఆమె.

ఆమె చేతిలోవున్న పసుపు రంగు సూట్ కేస్ క్రింద పెట్టి 'హమ్మయ్యా' అనుకుంటూ అలుపు తీర్చుకుంది.

ఆమె ఎర్రగా, సన్నగా విరజాజి తీగెలా నాజూకుగా వుంది. వంకాయ రంగు బ్లౌజు, అదేరంగు షిఫాన్ చీర కట్టుకుంది. ఆమె చీర కట్టుకున్న తీరు అందర్నీ ఆకర్షించింది. బ్లౌజుకీ చీరకీ మధ్యవున్న జానెడు భాగం మేలిమి బంగారపు చర్మంలా మిలమిల మెరిసిపోతూ వుంటే మగాళ్ళు గుటకలు మ్రింగుతూ గ్రుడ్లప్పగించారు.

నక్షత్రాల్లా మెరిసిపోతున్న కళ్ళు గుండ్రంగా త్రిప్పి ఆమె లావణ్య దగ్గిరికి వచ్చి "ప్లీజ్!" అంది.

లావణ్య కొంచెం సర్దుకుని కూర్చుని ఆమెకు చోటు ఇచ్చింది.

ఆమె "థాంక్స్" అంది.

లావణ్య "మెన్షన్ నాట్" అని నవ్వింది.

"మీరు తెలుగువాళ్ళా?" హిందీలో అడిగింది ఆమె.

"అవును" అంది లావణ్య.

"మేమూ తెలుగువాళ్ళమే. నా పేరు గిరిజ."

"ఎక్కడవరకూ వెళ్తున్నారు?"

"హైదరాబాద్" చెప్పింది గిరిజ.

"నేనూ అక్కడికే."

"గుడ్. నాకు మంచి కంపెనీ దొరికింది. లేకపోతే కొంచెం బోర్ ఫీలయ్యేదాన్ని" గలగలా నవ్వింది గిరిజ.

"హైదరాబాద్ మీ నేటివ్వా?" ప్రశ్నించింది లావణ్య.

"కాదు. బిజినెస్ మీద వెళ్తున్నాను."

"మీరు బిజినెస్ చేస్తుంటారా?" కొంచెం ఆశ్చర్యపోతూ అడిగింది లావణ్య.

"నో.... నేనుకాదు బిజినెస్ చేసేది. జెస్టు ఐ యామ్ సేల్స్ రిప్రజెంటివ్. రోజా ప్రోడక్ట్స్‌లో నేను పని చేస్తున్నాను."

"ఐ.సీ...."

"ఈమధ్య వాళ్ళు సెంటెడ్ కుంకుమ తయారుచేస్తున్నారు. చాలా బాగుంటుంది. ఎరుపు కాదు, రోజారంగు కాకుండా బచ్చలిపండు రంగులో.... వెరీ నైస్...." అంటూ గిరిజ సూట్‌కేసు తీసి ఒక కుంకుమభరణి లావణ్య చేతికి అందించింది. సూట్‌కేస్ నిండా అవే వున్నాయి.

లోటస్ ఆకారంలోవున్న ప్లాస్టిక్ పెట్టెలో వుంది కుంకుమ. ప్యాకింగ్ చాలా బాగుంది. కంపార్టుమెంటులో వున్న ఆడవాళ్ళంతా దానిపట్ల ఆకర్షితులయ్యారు. వాటిని అమ్మమని కొందరు అడిగారు. అయితే గిరిజ అమ్మలేదు.

హైదరాబాద్‌లో స్టాకిస్టులకు ఇవ్వడానికి వాటిని శాంపిల్స్‌గా పట్టుకెళ్తున్నానని చెప్పింది.

లావణ్య కుంకుమ భరిణ తిరిగి ఇవ్వబోయింది.

"వుంచండి. మన పరిచయానికి చిహ్నంగా!" నవ్వుతూ అంది గిరిజ.

"మీకు పొరేజీ ఏమో!"

"ఫరవా లేదు."

బొంబాయినుంచి పూనా వెళ్ళేవరకూ వాళ్ళిద్దరూ ఎన్నో కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేశారు.

లావణ్య తను స్వయంగా చేసి తమ్ముళ్ళకోసం తీసి కెళుతున్న కజ్జికాయల ప్యాకెట్ విప్పి గిరిజకు ఇచ్చింది. గిరిజ తను కొన్న బిస్కట్లు లావణ్యకు అందించింది.

పూనాలో ట్రెయిన్ ఆగినప్పుడు ఎవరో ఒక యువకుడు మరాఠిలో మాట్లాడి గిరిజను దిగి రమ్మన్నాడు. గిరిజ వెళ్తూ వెళ్తూ సూట్‌కేస్ చూస్తూవుండమని చెప్పి సీటు క్రిందకు నెట్టింది.

ట్రెయిన్ కదిలిందిగాని గిరిజ ఎక్కడా కనిపించలేదు. లావణ్య ప్లాట్‌ఫారం మీద చూసింది. ఆమె కనిపించ లేదు.

'గమ్మత్తుగా వుందే' అనుకుంది.

ఆమె కోసం వచ్చిన అతను ఎవరో? బహుశా బాయ్ ఫ్రెండా? అతను పిలవగానే వెళ్ళిపోయింది. తను ప్రయాణం చేస్తున్న సంగతి మర్చిపోయిందేమో?

దారిపొడుగునా ఇవే ఆలోచనలు లావణ్యకు.

'ప్రేమలో సర్వం మర్చిపోయే మత్తు ఏదో వుందేమో' అనుకుని నవ్వుకుంది లావణ్య.

స్టేషన్‌లో బండి ఆగగానే కిశోర్ కంపార్టుమెంట్లన్నీ

వెతకసాగాడు లావణ్యకోసం.

"కిశోర్!" కేక పెట్టింది లావణ్య.

కిశోర్ ముఖం వెలిగిపోయింది చాలా రోజుల తర్వాత అక్కని చూసిన ఆనందంతో.

"రెండు సూట్ కేసులు తెచ్చావేమిటక్కా? మన ఇంట్లో బొంబాయి చీరల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నావా?"

"ఏడిశావ్ లే వెధవ జోకులూ నువ్వూనూ! అందులో ఒకటి మనదికాదు" నవ్వుతూ అంది లావణ్య.

"మరి?"

"గిరిజ అనే అమ్మాయిది."

"నీ ఫ్రెండా?"

"వూఁ.... ట్రెయిన్‌లో పరిచయమైంది. సేల్స్ రిప్రజెంటివ్ లే."

"ఎక్కడ ఆ అమ్మాయి?"

"పూనాలో దిగింది. సూట్ కేసు చూస్తూవుండమంది. మళ్ళీరాలేదు." జరిగిందంతా వివరంగా చెప్పింది లావణ్య.

"ఎలా మరి?" అన్నాడు కిషోర్.

"ఎలా ఏవుంది? నేను బొంబే వెళ్ళినప్పుడు వాళ్ళ ఆఫీసుకు వెళ్ళి ఇచ్చేస్తాను" అంది లావణ్య.

కిశోర్ నిరుత్సాహపడ్డాడు గిరిజ అనే సేల్స్ రిప్రజెంటివ్‌ని తను కలుసుకోలేకపోయినందుకు.

"మన ఇంటి అడ్రస్ ఇస్తే బాగుండేది కదా?" అన్నాడు.

"బాగుందిరా నువ్వు చెప్పేది? ఆమె బండి దిగి మళ్ళీ రాదని నేను కలగన్నానా?" అంది నవ్వుతూ.

ఇద్దరూ ఒక ఆటోలో ఎక్కి మలక్ పేట పోనివ్వమన్నారు.

2

గిరిజ హడావిడిగా హేమంత ఇంటర్నేషనల్ హోటల్ రిసెప్షన్ దగ్గరకి వచ్చి "నాకొక సింగిల్ రూమ్ కావాలి" అంది.

రిసెప్షనిస్టు గిరిజవైపు ఆశ్చర్యంగా చూసింది. ఆమె ఎంతో ఆందోళనతో పరిగెత్తుకుని రావడం గమనించింది. ఎందుకలా కంగారుగా వుంది. ఎవరైనా ఆమెను వెంబడిస్తున్నారా?

గాజు కిటికీలోనుంచి చూసింది రిసెప్షనిస్టు. గిరిజ ఎక్కి వచ్చిన ఆటో వెళ్ళిపోతోంది.

"మీ లగేజి ఏది?"

"లగేజి ట్రెయిన్‌లో పోయింది" అంది గిరిజ.

"సారీ మేడమ్! లగేజి లేకుండా వచ్చినవాళ్ళకు మా హోటల్లో రూమ్స్ ఇవ్వగూడదని మాకు స్ట్రిక్ట్ ఇనస్ట్రక్షన్స్ వున్నాయి" అంది ఆమె.

ఆమె అలా అనేసరికి గిరిజ ముఖం కోపంతోను, అవమానంతోను ఎర్రబడింది.

"కష్టమర్స్‌ని అవమానించమని గూడా మీ కంపెనీ ఇనస్ట్రక్షన్స్ ఇవ్వలేదా? నేను వారాని కొకసారైనా హైదరాబాద్ వస్తుంటాను. లగేజివున్నా లేకపోయినా రూమ్స్ ఇవ్వకుండా యెవరూ నన్ను అవమానించలేదు" అంది గిరిజ.

రిసెప్షనిస్టు నవ్వింది.

"సారీ మేడమ్! ఐ యామ్ హెల్ప్‌లెస్" అంది.

"నేను మీ ప్రొప్రయిటర్‌తో మాట్లాడాలి. కనెక్షన్

ఇవ్వండి" అని ఆమె ఫోన్ రిసీవర్ యెత్తింది.

"దట్సాల్ రైట్" అని ఆమె ప్రొప్రయిటర్ రెసిడెన్స్ నెంబర్ డైల్ చేసింది.

"మోహన్‌లాల్ స్పీకింగ్ ప్లీజ్" అనే మాటలు వినిపించాయి.

"లాల్‌జీ నమస్తే!"

"నమస్తే! నమస్తే! కౌన్?"

గిరిజ హిందీలో మాట్లాడసాగింది.

"లాల్‌జీ నేను గిరిజను మాట్లాడుతున్నాను. నేనొక పెద్ద గొడవలో చిక్కుకున్నాను. పూనాలో స్టేషన్ దిగి ఒక ఫ్రెండ్‌తో మాట్లాడుతూ నిల్చుంటే గొడవజరిగింది. నేను ట్రెయిన్ యెక్కలేకపోయాను. ట్రెయిన్ సికింద్రాబాద్ వెళ్ళిపోయింది. నా సూట్‌కేస్ అందులో వుండిపోయింది. లాల్‌జీ నేనిప్పుడు మీ హేమంత ఇంటర్నేషనల్ హోటల్లోనుంచి మాట్లాడుతున్నాను. మీ రిసెప్షనిస్టు నాకు లగేజీ లేదని రూమ్ ఇవ్వడానికి వీల్లేదని అంటోంది."

"ఫోన్ రిసెప్షనిస్టుకి ఇవ్వు" అన్నాడు మోహన్‌లాల్.

గిరిజ గర్వంగా ఆమెవైపు చూసి "మీ బాస్‌తో మాట్లాడండి" అంది.

రిసెప్షనిస్టు రిసీవర్ అందుకుని "యస్ బాస్" అంది.

"గిరిజ అనే అమ్మాయికి రూమ్ ఇవ్వు. ఇప్పుడేకాదు. యెప్పుడొచ్చినా అభ్యంతరపెట్టకుండా ఇవ్వాలి. మైండిట్."

"యస్. బాస్" అంది ఆమె ముఖం మాడ్చుకుని.

గిరిజ రూమ్‌లోకి వెళ్ళగానే బోల్టువేసేసి టెలిఫోన్ రిసీవర్ యెత్తి బొంబేలో ఒక నెంబర్‌కి అర్జెంట్ కాల్

బుక్ చేసింది.

ఫోం చేసంచి పలికాడు జగ్రీ.

"బాస్ నేను గిరిజను."

"వెరీగుడ్. పని పూర్తయిందా?"

"సారీ బాస్ అప్‌సెట్టయిపోయింది అంతా!"

"ఏం జరిగింది పోలీసులు పట్టుకున్నారా?" జగ్రీ గొంతులో ఆందోళన వినిపించింది.

"లేదు బాస్. పూనాలో వినోద్ కన్పించి నన్ను ట్రెయిన్ దిగి రమ్మన్నాడు. నేను సూట్‌కేస్ లావణ్య అనే అమ్మాయికి అప్పగించి అతనివెంట వెళ్ళాను. ఇన్నాఫ్ ముఠావాళ్ళు నన్ను వెంబడిస్తున్నారనీ, సికింద్రాబాద్ చేరేలోపల సరుకు దొంగిలిస్తారని చెప్పాడు. ఇన్నాఫ్ ముఠావాళ్ళు యెలా కనిపెట్టారో నాకు అర్థంకాలేదు. నాకు అప్పుడు భయం వేసింది. ఏం చేయాలని నేను వినోద్‌ని సలహా అడిగాను. పూనాలో దిగి సరుకు అక్కడే ఒక సేఠ్‌కి అమ్మేస్తే మంచిది అన్నాడు. కాని అక్కడ పెద్దగా రేటు రాదని సంశయిస్తున్నాను. యింతలో ఇన్నాఫ్ ముఠావాళ్ళు వినోద్ మీద దాడిచేశారు. బాస్ వినోద్‌ని వాళ్ళు చంపేశారు. నేను భయపడి పారిపోయాను. ఈ లోపల ట్రెయిన్ వెళ్ళిపోయింది. నేను బస్సులో హైదరాబాద్ చేరుకున్నాను."

"సూట్‌కేస్ దొరికిందా?"

"లేదు బాస్. నేను సికింద్రాబాద్ స్టేషన్‌కి చేరేసరికి ఆ ట్రెయిన్ వచ్చి చాలాసేపయింది. అక్కడ లావణ్య లేదు బాస్."

"పోనీ ఆమె అడ్రస్ తెలుసుకున్నావా?"

"లేదు బాస్!"

జిగ్రీ మండిపడ్డాడు.

"యూ బిచ్! ఐ విల్ కిల్ యూ!"

"సారీ బాస్! నాకు లావణ్య బాగా తెలుసు. నేను ఆమెను యెలాగైనా కలుసుకుంటాను."

"నువ్వు యెక్కడున్నావు?"

"హేమంత ఇంటర్నేషనల్, రూమ్ నెంబర్ వన్ ఫార్టీ త్రీ బాస్."

"సూట్ కేస్ దొరికేవరకు నువ్వు అక్కడే వుండు. కదిలావా జాగ్రత్త. నువ్వు చెప్పేదంతా నిజమా కాదా? నేను తెలుసుకుంటాను" కఠినంగా వినిపించింది జిగ్రీ గొంతు.

"ప్రామిస్ బాస్. నేను నిజమే చెప్తున్నాను. మోసం చేసే అలవాటు నాకు లేదు బాస్" గిరిజ గొంతు భయంతో వణికింది.

"గిరిజా! నీలాంటి వాళ్ళను లెక్కలేనంతమందిని చూశాను. సూట్ కేస్ పోయిందా నీ పని ఖాళీ."

జిగ్రీ రిసీవర్ పెట్టేశాడు.

"బాస్....బాస్!...." అని కేకలు పెట్టింది గిరిజ.

3

జిగ్రీ పెగ్గుమీద పెగ్గు లాగిస్తున్నాడు.

ఖాళీ గ్లాసుని విస్కీతో నింపి ఐస్ క్యూబ్స్ వేసి సోడా కలిపి అందిస్తోంది అమీనా.

అమీనా ఎర్రగా టమోటా పండులా నిగనిగలాడుతోంది.

జిగ్రీకంటే పొడుగ్గా వుంది అమీనా. ఆమెకు ఇరవై ఏళ్ళుంటాయి. సౌష్టవమైన శరీరంతో ఆరోగ్యంగా

అందంగా వుంది.

ఆమె నవ్వుతూవుంటే చెక్కిళ్ళు సొట్టలుపడి ఆమె అందం ఇనుమడింపు అయి జిగ్రీని రెచ్చగొడ్తోంది.

ఆమె పెదవులకు లిప్ స్టిక్ పూసుకుని దొండపండ్లలా కనిపిస్తున్నాయి. నీలంరంగు దుస్తుల్లో ట్రిమ్ముగా మేకప్ చేసుకుంది. జిగ్రీ ఆమె నడుంమీద చెయ్యివేసి దగ్గరికి లాక్కుంటున్నాడు.

టెలిఫోన్ మ్రోగింది.

జిగ్రీ రిసీవర్ ఎత్తి "కౌన్! మై జిగ్రీ...." అన్నాడు.

"అరె యార్ మై ఇన్సాఫ్!"

"క్యా బాత్ హై?"

"నా ఏరియాకు వచ్చి దౌర్జన్యంచేసి దొంగతనం చెయ్యడం ఏమీ బాగాలేదు భాయ్!" ఇన్సాఫ్ గొంతు కఠినంగా పలికింది.

"అది నీ ఏరియాకాదు. ఆ సేట్ నీ ఏరియావాడు కావొచ్చు. కాని దొంగతనం జరిగింది మా ఏరియా లోనే."

"సరే ఏదో జరిగింది పోనీ. సరుకులో సగం నాకు ఇచ్చేయ్ భాయ్. మనలో మనకి గొడవలు వద్దు."

"ఈమాట ముందే అడిగితే కథ వేరేగా వుండేది. నువ్వు అతి తెలివిగా వినోద్ ని వెంబడించావు. అతన్ని ఖూనీచేశావు. సరుకు దొరక్క కాళ్ళ బేరానికి వచ్చావు. ఈ స్థితిలో నేను రాజీకి రావడం అనేది జరగదు" కోపంగా అన్నాడు జిగ్రీ.

"వినోద్ ని ఎవరు ఖూనీచేశారో నాకు తెలీదు భాయ్! నిజంగా చెప్తున్నా!"

"నాకన్నీ తెలుసు. మిస్టర్ ఇన్సాఫ్. నీ మాయా

మాటలు నమ్మే తెలివి తక్కువ వాడిని కాను."

"సరే నీ ఇష్టం. కాని సరుకు ఎక్కడున్నా నేను చిక్కించుకుంటానని గ్రహిస్తే మంచిది" ఇన్సాఫ్ రిసీవర్ పెట్టేసిన శబ్దం వచ్చింది.

"బద్మాష్!...." అంటూ ఇన్సాఫ్‌ని బూతులు తిట్టాడు జిగ్రీ.

"గిరిజ భలే ప్లాన్ వేసింది" అంటూ నవ్వింది అమీనా.

"ఏమిటి నువ్వ్వేనేది?" అన్నాడు జిగ్రీ కోపంగా చూస్తూ.

"బాస్! సరుకు పరాయివాళ్ళ దగ్గర వదిలేసి వెళ్ళి పోయేంత తెలివితక్కువ దద్దమ్మా గిరిజ?"

జిగ్రీ అయోమయంగా చూశాడు ఆమె వైపు.

"ఇందులో గిరిజ నాటకం వుందని నా అనుమానం బాస్. సరుకు ఎక్కడో దాచింది. బహుశా ఇంట్లోనే దాచిందేమో? ఇన్సాఫ్‌కి ఇన్ఫర్మేషన్ యిచ్చి నిన్ని గొడవలో యిరికించి తను బాగుపడిపోవాలనుకుంటున్న దేమో?"

నిషామీద వున్న జిగ్రీ గిరిజమీద మండిపడ్డాడు.

"నాకు చెయ్యిచ్చినదాన్ని బ్రతకనిస్తానా?" అంటూ అప్పటికప్పుడే గిరిజ వుంటున్న ఫ్లాట్ కి జీప్‌లో బయ ల్దేరాడు జిగ్రీ.

అప్పుడు మధ్యాహ్నం రెండు గంటలు దాటింది.

గిరిజ తల్లి తులశమ్మ భోజనంచేసి తలుపులు వారగా వేసి నిద్రపోతోంది.

భళ్ళున తలుపులు తెరుచుకున్న శబ్దానికి తులశమ్మ ఉలిక్కిపడి లేచింది.

ఎదురుగా వున్న మనిషిని చూసి ఆమె ప్రాణాలు పైపైకి ఎగిరిపోయాయి.

పొట్టిగా నల్లగా, పెద్ద పెద్ద మీసాలు, ఎర్రబడిన కళ్ళతో వున్నాడు జిగ్రీ.

కెవ్వున కేక వేయబోయి భయంతో వణుకుతూ వుండి పోయింది తులశమ్మ.

"తుమ్ కౌన్ హై?" గర్జించాడు జిగ్రీ.

తులశమ్మకి నోట మాటరాలేదు.

"కహా హై గిరిజా?"

"హైద్రాబాద్ గయే బేటా!" గొంతు పెగల్చుకుని అంది తులశమ్మ.

"గిరిజ దాచిన సూట్ కేస్ ఎక్కడ?"

"సూట్ కేస్ ఏమిటి బేటా?"

"మర్యాదగా చెప్పవే ముసలీ" అని జిగ్రీ తులశమ్మ కొప్పు పట్టుకుని లాగాడు.

"నాకేమీ తెలియదు బేటా!" అని తులశమ్మ గిజగిజ లాడింది పులి నోట్లోపడ్డ మేకలా.

జిగ్రీ బెల్టువిప్పి నాలుగు బాదాడు. ఇల్లంతా చిందర వందర చేశాడు. అతనికి యెక్కడా సరుకు దొరకలేదు. తులశమ్మని బూతులు తిట్టి, బూటుకాలితో తన్ని వెళ్ళి పోయాడు.

4

"ఇన్సాఫ్ భయ్యా! జిగ్రీ గిరిజనే అమ్మాయి ఇంటికి వెళ్ళవస్తుంటే చూశాను" ఫోన్లో చెప్పాడు జగదీశ్.

"నువ్వు వెంబడించి సంగతి ఏమిటో కనుక్కోలేక పోయావా?" అన్నాడు ఇన్సాఫ్.

"చాలా డేంజర్. వాడికి నేను గుర్తే. చూశాడంటే

ముక్కలు విరగతంతాడు. అందుకే చాటుగా వున్నాను."

"గిరిజ ఎవరు?"

"ఏమో! ఫ్లాట్ ముందు నేమ్ వుంది. అంతవరకే చూశాను."

"సరే ఆ గిరిజ ఎవరో ఎలా వుంటుందో కనుక్కో. వీలైతే ఆమె ఫోటో సంపాదించు."

"ఎలా భయ్యా!"

"గిరిజ ఫ్లాట్‌లో వుంటే బైటకు వచ్చేవరకూ వెయిట్ చేసి ఫోటో తీసే ఏర్పాటు చెయ్యి. ఇంట్లో లేకపోతే వాళ్ళ వాళ్ళ ద్వారా ట్రై చెయ్యి."

"ట్రై చేస్తాను భయ్యా!" అన్నాడు జగదీశ్.

ఫోన్ పెట్టేసి పబ్లిక్ టెలిఫోన్ బూత్ నుంచి బైటకు వచ్చాడు జగదీశ్.

దూరంగా గిరిజ వుంటున్న ఫ్లాట్ దగ్గర జనం గుమి గూడి వున్నారు.

జిగ్రీగాడు ఏదో గొడవచేసి వెళ్ళివుంటాడని జగదీశ్ వూహించాడు.

అతనికి మెరుపులా ఒక ఆలోచన వచ్చింది. ఒక పోలీస్ హెడ్ కనిస్టేబుల్‌ని పట్టుకుని తనకి ఆ ఫ్లాట్‌లో వున్న అమ్మాయి ఫోటో కావాలని చెప్పాడు. జిగ్రీ అక్కడికి వెళ్ళి ఏదో గొడవచేసి వెళ్ళాడని ఇన్ఫర్మేషన్ ఇచ్చాడు. ఆ హెడ్ జగదీశ్‌కి పాత మిత్రుడే. సరేనని గిరిజ ఫ్లాట్‌కి వెళ్ళాడు.

హెడ్ వెళ్ళేసరికి గుంపుగా వున్న జనం అతనికి దారి ఇచ్చారు.

"ఏం జరిగింది?" అన్నాడు హెడ్.

తులశమ్మ ముక్కుతూ మూలుగుతూ జరిగిన కథంతా

చెప్పింది. ఆ జగ్రీగాడు కొట్టిన దెబ్బలు చూపించి ఏడ్చింది.

"వాడెవడు. నీకు తెలుసా? ఇంతకుముందు ఎప్పుడైనా చూశావా?" అని ప్రశ్నించాడు హెడ్.

"లేదు బాబూ!"

"వాడొచ్చి సూట్ కేసు అడిగాడంటే ఇందులో ఏదో గొడవ వుంది? మీ అమ్మాయి ఎక్కడ పనిచేస్తుంది?"

"రోజా కంపెనీలో."

"అతను ఆ కంపెనీ తాలూకా మనిషేమో కనుక్కున్నావా?"

"లేదు బాబు. నన్ను ఏమీ మాట్లాడనివ్వలేదు."

"మీ అమ్మాయి ఎక్కడుంది?"

"కంపెనీ పనిమీద హైదరాబాద్ వెళ్ళింది."

"ఆ సంగతి వాడికి చెప్పావా?"

"ఆ...."

"కొంప మునిగింది. వాడు మీ అమ్మాయి కోసం హైదరాబాద్ వెళ్తాడేమో! ఇందులో ఏదో గొడవ వుంది."

"ఇప్పుడేం చేయ్యాలి బాబూ!" అని తులశమ్మ ఏడుపు లంకించుకుంది.

"మీ అమ్మాయి ఫోటో వుంటే ఇవ్వు. దాన్ని హైదరాబాద్‌లో పోలీసుల కందజేసి ఆమెను రక్షిస్తాం."

తులశమ్మ బెడ్ రూమ్‌లోకి వెళ్ళి టేబుల్ మీద ఫ్రేమ్‌లో వున్న గిరిజ ఫోటో తెచ్చి ఇచ్చింది.

"హైదరాబాద్‌లో యెక్కడుంటుందో నీకు తెలుసా?"

"నాకేం తెలీదు బాబూ!" అంది తులశమ్మ.

"సరే! అదంతా మేం కనుక్కుంటాం. నువ్వేం భయపడకు" అని హెడ్ గిరిజ ఫోటో సంపాదించి తెచ్చి జగదీశ్ చేతిలో పెట్టాడు.

జగదీశ్ ఆ ఫోటో తీసుకెళ్ళి ఇన్సాఫ్ చేతిలో పెట్టాడు.

ఇన్సాఫ్ ముఠాలో అశోక్ గిరిజ ఫోటో చూసి ఆమెను గుర్తుపట్టాడు.

"భాయ్! దీన్ని నేను చూశాను" అన్నాడు.

"యెక్కడ?"

"పూనా స్టేషన్‌లో వినోద్ మీద పడ్డప్పుడు. ఇది వాడి దగ్గర వుంది. తర్వాత యెటో మాయమైంది" అన్నాడు అశోక్.

"ఇప్పుడు నాకు అంతా అర్థమైంది. జిగ్రీగాడి మాయ తెలిసింది. వాడు సరుకు సూట్‌కేసులో పెట్టి గిరిజ ద్వారా పంపించాడు. వినోద్ ఆమెకు బాడీగార్డు. సరుకు వాడిదగ్గర లేదు."

"అంతే భాయ్! దాన్ని పట్టుకుంటే దొరికిపోయేది. వినోద్‌ని అనవసరంగా ఖూనీ చేశాం" అన్నాడు అశోక్.

"సరే! అది ఇప్పుడు యెక్కడుందో? వరస చూస్తే అది జిగ్రీగాడికి గూడా ధోకా యిచ్చినట్లే వుంది. లేకపోతే వాడు దాని ఫ్లాట్‌కి వెళ్ళి గొడవ చెయ్యాల్సిన పని ఏముంది?" అన్నాడు ఇన్సాఫ్.

అతని అనుచరులు యెవరూ మాట్లాడలేదు.

"జిగ్రీ మనుషుల్ని ఒక కంట కనిపెట్టి వుండండి. అశోక్ నువ్వు హైద్రాబాద్‌లో మకాం పెట్టు. ఆ గిరిజ అటే వెళ్ళివుంటుందని నా అనుమానం. జిగ్రీ దొంగ

సరుకు అక్కడే అమ్మేస్తాడని నాకు ఇన్ఫర్మేషన్ అందింది” అన్నాడు ఇస్మాఫ్.

5

గిరిజ లావణ్య కోసం హైదరాబాద్, సికింద్రాబాద్ అంతా గాలిస్తోంది టాక్సీలో. ఆమె యెక్కడా కని పించడంలేదు.

సాయంకాలాలలో టాంక్ బండ్, ఇందిరా పార్క్, పబ్లిక్ గార్డెన్స్ వగైరా విహారస్థలాలలో తిరుగుతూ అక్కడికి లావణ్య వస్తుందేమోనని ఆశతో యెదురు చూస్తోంది.

పగలంతా తిరిగి తిరిగి గిరిజ అలసిపోయివుంది. కాని యెంతో విలువైన సూట్ కేస్ పోగొట్టి బాస్ దృష్టిలో అపరాధిలా నిలబడిపోవడం ఆమెకు బాధ కలిగిస్తోంది. లోగడ యిటువంటి పనులు సునాయాసంగా చేసి అతనికి యెంతో లాభం సంపాదించి పెట్టింది. కాని తను ఇప్పుడొక పొరపాటు చేసింది. ఆ పొరపాటు తన పాలిట గ్రహపాటైంది. బాస్ కి కోపంవస్తే క్రూరుడు. తనపై అనుమానంతో చంపినా చంపుతాడు. సూట్ కేస్ దొరక్కపోతే తన గతి అంతే.

గిరిజ ముఖం కళావిహీనంగా వుంది.

టాంక్ బండ్ పార్కు అంతా కలియజూసి ఆమె చివరకొక బెంచి దగ్గర ఏకాంతంగా నిలబడి హుస్సేన్ సాగర్ వైపు చూస్తూ వుంది.

‘బాస్ చంపేవరకూ యెందుకు తనే అందులోపడి చస్తే పీడా పోతుందిగా?’ అనుకుంది ఆమె.

కాని ఆమెలో ఏదో ఒక ఆశ మినుకు మినుకు మం

టోంది. లావణ్య కనిపిస్తుందని, పోయిన సూట్ కేస్ దొరుకుతుందనీ.

క్రమంగా చీకట్లు ముసురుకుంటున్నాయి.

విద్యుద్దీపాలు వెలిగి పట్టపగలుగా చేస్తున్నాయి పరిసరాల్ని.

గిరిజలో అశాంతి పెరిగిపోతోంది. అసహనంగా ఆమె పేవ్ మెంట్ దిగబోయి తలెత్తి చూసింది.

యెత్తుగా, లావుగా యెరుపు నలుపు చారల షర్టు మీద తెల్ల ప్యాంట్ టక్ చేసుకున్న ఒక యువకుడు ఆమెవైపే ఆరాధనగా చూస్తూ కన్పించాడు. కర్లింగ్ హెయిర్ అతనికొక ప్రత్యేకతని సంతరించింది.

"యెక్స్యూజ్ మీ!" అంటూ అతను ఆమెను పలకరించాడు.

ఆమె ఆగిపోయింది పేవ్ మెంట్ మీదే.

"మిమ్మల్ని ఎక్కడో చూశాను. ఎక్కడ చూశానా అని చాలా సేపటినుంచి ఆలోచిస్తున్నాను" అన్నాడు అతను మందహాసం చేస్తూ.

ఆమె అతనివైపు పరిశీలనగా చూసింది. ఆమెకు కూడా అతన్ని యెక్కడో చూసినట్లుగానే వుంది.

"నా పేరు అశోక్" అన్నాడు.

ఆమె నవ్వింది.

కొన్ని రోజులుగా ఆమె ఒంటరితనంతో విసిగిపోయివుంది. లావణ్య కోసం తిరిగి తిరిగి నిరాశ నిస్పృహలతో అలసిపోయి వుంది. ఇన్ని రోజుల తర్వాత ఆమెలో చైతన్యం కలిగింది అశోక్ పలకరింపుతో.

"మనిషి అందగాడే" ఆమె మనసు గుసగుసలాడింది.

"వాటీజ్ యువర్ గుడ్ నేమ్ ప్లీజ్?" అన్నాడు

అశోక్.

"గిరిజ."

"వెరీ సింపుల్."

"మూడక్షరాల పేర్లంటే నాకు ముచ్చట. మనిద్దరి పేర్లూ మూడక్షరాలే" నవ్వాడు అతను.

గిరిజ నవ్వింది.

"మిమ్మల్ని చాలా సేపటినుంచి గమనిస్తున్నాను. ఎవరి కోసమో వెయిట్ చేస్తున్నారనుకుంటాను."

"నో.... నా టైటాల్. ఫ్యూరీకే షికారుగా వచ్చాను."

"మీరు ఏం చేస్తున్నారు? ఏదైనా జాబ్?"

"అవును. సేల్స్ రిప్రజెంటేటివ్. రోజా ప్రాడక్ట్సు."

"ఐ.సీ...."

"మీరేం చేస్తున్నారు?"

"బాంబే పోర్టులో ఆఫీసర్."

"మీరు బాంబేలోనా వుండేది?" ఆశ్చర్యంగా ప్రశ్నించింది.

"అవును. ఏం? అలా అడిగారు."

"నేనూ బాంబేలోనే. మా ప్రాడక్ట్సు డిస్ట్రిబ్యూటర్స్‌ని కలుసుకుని సేల్స్ ఇంప్రూ చెయ్యడం నా డ్యూటీ."

"ఐతే బాంబేలోనే మిమ్మల్ని చూసివుంటాను" అన్నాడు అశోక్.

ఒక ప్రాంతంవాళ్ళు ఇద్దరు అపరిచితులైనా ఎక్కడో దూరంగా కలుసుకున్నప్పుడు దగ్గరివాళ్ళలా ప్రవర్తిస్తారు. అశోక్‌ని చూసినప్పుడు గిరిజకు అటువంటి భావమే కలిగింది.

ఆకాశంలో నల్లటి మబ్బులు క్రమ్ముకుంటున్నాయి.

కాసేపటికి సన్నగా చినుకులు ప్రారంభించాయి.

"ఎక్కడ వుంటున్నారు మీరు?" ప్రశ్నించింది గిరిజ.

"మా సిస్టర్ వాళ్ళు ఇక్కడే వుంటున్నారు. వాళ్ళింట్లో" అన్నాడు అశోక్.

"వాన పెద్దదయ్యేలా వుంది?" అంది గిరిజ ఆకాశం వైపు చూస్తూ.

"అలాగే వుంది వాతావరణం చూస్తే. మరి మీ మకాం ఎక్కడ?"

"హోటల్లో వుంటున్నాను."

"ఒంటరిగానా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఏం? భయం ఎందుకు?" నవ్వింది గిరిజ.

"ఈ రోజుల్లో మగాడు ప్రక్కనుంటేనే ఆడదానికి సేఫ్టీ లేదు. ఒంటరిగా ఎలా వుంటున్నారో మీరని వండర్ గా వుంది."

"అలవాటైపోయింది. అదీగాక నేను చిల్లర మల్లర హోటల్స్‌లో వుండను. స్టార్ హోటల్లో తప్ప."

"ఏ హోటల్లో వుంటున్నారు?"

"హేమంత ఇంటర్నేషనల్."

"అది పెద్ద హోటలే" అన్నాడు అశోక్.

వర్షం పెద్దదైంది.

దారిన పోతున్న టాక్సీ పిలిచాడు అశోక్.

ఇద్దరూ టాక్సీ ఎక్కి కూర్చున్నారు.

"హేమంత హోటల్" అన్నాడు అశోక్.

హేమంత ఇంటర్నేషనల్ హోటల్ పోర్టికోలో టాక్సీ ఆగింది.

గిరిజ డోర్ తీసుకుని దిగింది. పర్సు తియ్యబోయింది.

ఆమె వెనుకే అశోక్ దిగాడు.

"ప్లీజ్. మీటర్ నేను ఇస్తాను" అన్నాడు అశోక్.

గిరిజ నవ్వి "ఫర్వాలేదు" అంది.

"గుడ్ నైట్ మేడమ్! సీ....యూ!" అన్నాడు.

"రూమ్‌కి రండి. టీ తీసుకుని వెళ్దారుగాని" నవ్వుతూ అంది గిరిజ.

ఆమె కళ్ళల్లో కనిపించిన భావాన్ని అర్ధం చేసుకున్న అశోక్ హుషారుగా మీటర్ చార్జి ఇచ్చేసి ఆమె వెంట నడిచాడు.

6

"బాస్ నువ్వు అనుమానించినట్లే జరిగింది. గిరిజ ఇన్సాఫ్‌గాడి ముఠా మనిషితో తిరుగుతోంది. నేను కళ్ళారా చూశాను" అన్నాడు హమీద్ ఫోన్‌లో.

జిగ్రీ మండిపడ్డాడు.

"అది మనకి ధోకా ఇచ్చింది. సరుకు సంగతి తెలుసుకో...." అన్నాడు జిగ్రీ.

హమీద్ చాలాసేపు జిగ్రీతో మాట్లాడి ఫోన్ పెట్టేశాడు.

ఆ రాత్రి విస్కీ బాటిల్ ఖాళీచేసి గుర్రుపెట్టి నిద్రపోయాడు హమీద్.

మర్నాడు ప్రొద్దునే లేచి ట్రిమ్ముగా మేకప్ చేసుకుని బయల్దేరాడు.

హమీద్ వెళ్ళేసరికి గిరిజ ఇంకా నిద్రలేవలేదు.

"మేడమ్ ఇంకా నిద్రలేవలేదు" అని చెప్పాడు బాయ్.

హమీద్ కాలింగ్ బెల్ నొక్కాడు.

గిరిజ విసుక్కుంటూ తలుపు తీసింది.

ఎదురుగా హామీద్ నవ్వుతూ కన్పించాడు.

ఆమె విస్తుపోయి చూసింది అతన్ని.

"నువ్వా!...." అంది.

"నేనే!" అన్నాడు.

ఆమె అడ్డు తొలిగింది.

అతను లోపలకు వచ్చాడు.

సోఫాలో ఈజీగా కూర్చుని సిగిరెట్ ముట్టించి "రూమ్ చాలా బాగుంది" అన్నాడు గదంతా కలయ చూస్తూ.

గిరిజ బాయ్‌ని పిలిచి టీ తెప్పించింది.

"ఏమిటి ఇంకా నిద్ర లేవలేదు" అన్నాడు హామీద్ టీ త్రాగుతూ.

"ఏం లేదు. పగలంతా తిరగడం. అలసిపోయి వళ్ళు తెలియకుండా నిద్రపోవడం. నేను లేచేవరకూ లేపవద్దని బాయ్‌కి చెప్పాను" నవ్వింది గిరిజ.

హామీద్ గిరిజవంకే తదేకంగా చూస్తున్నాడు.

మామిడి చిగురు రంగు నైట్ గౌనులో ఆమె యవ్వనపు శోభ గుబాళిస్తోంది. పల్చటి ఆ గౌనులో ఆమె వంపుసొంపులు చూస్తుంటే హామీద్‌కి పిచ్చెక్కుతోంది. ఆమె తొడల నునుపు, జబ్బల మెరుపు అతన్ని మరో లోకంలోకి లాక్కెళ్ళి పరవశింపజేస్తున్నాయి.

"కూర్చో! స్నానం చేసి వస్తాను" ఆమె లేవబోయింది.

"తొందరేం? తర్వాత స్నానం చెయ్యొచ్చు" అంటూ అతను చొరవగా ఆమె చేతిని పట్టుకుని మీదకు లాక్కున్నాడు.

ఆమె ఒక్క వూపులో అతని ఒడిలోకి వచ్చిపడింది. అతను ఆమెను రెండు చేతుల్లోను బంధించి ముద్దు పెట్టు

కున్నాడు.

ఆమె విసుక్కుని "ఛీ....ఏమిటా పని?" అంది కోపంగా.

"ఏం....ఆ అశోక్ గాడి కంటే తీసిపోయానా?" అన్నాడు హమీద్.

ఆమె నివ్వెరపోయింది.

"బాస్ కి నీ సంగతంతా తెలిసిపోయింది" అన్నాడు హమీద్ వికృతంగా నవ్వుతూ.

"ఏ సంగతి?" హడలిపోతూ అడిగింది గిరిజ.

"అదే నువ్వు ఇన్సాఫ్ ముఠాలో కుమ్మక్కయి సరుకు పోయిందని నాటకం ఆడుతున్న సంగతి" అన్నాడు.

"లేదు హమీద్! ప్రామిస్. నిజంగానే నేను సూట్ కేస్ పోగొట్టుకున్నాను" అంటూ ఆమె లావణ్య అనే అమ్మాయి కోసం ఎంతగా వెతుకుతున్నదో వివరంగా చెప్పింది.

"అయితే నువ్వు ఇన్సాఫ్ ముఠా మనిషి అశోక్ తో ఎందుకు తిరుగుతున్నట్టో?" వికటంగా నవ్వాడు.

"అశోక్ ఇన్సాఫ్ ముఠా మనిషా? నాకు తెలీదు" వెలవెలబోతూ అంది గిరిజ.

"నీకు ఏమీ తెలీదు! అన్నీ తెలిసే నాటకం ఆడుతున్నావు. మర్యాదగా సూట్ కేస్ సంగతి చెప్పు?" కఠినంగా అన్నాడు హమీద్.

గిరిజకు ఏడుపు ముంచుకొచ్చింది.

"నాకేమీ తెలీదు హమీద్. నన్ను నమ్ము. అశోక్ తను పోర్టులో పనిచేస్తున్నానని చెప్పి మోసంచేశాడు. అంతే. అంతకంటే నేను ఏమీ చెయ్యలేదు" ఏడుస్తూ చెప్పింది గిరిజ.

"నువ్వు నా దగ్గర ఎంత ఏడ్చినా లాభంలేదు. ఆ ఏడ్చేది ఏదో బాస్ దగ్గర ఏడువు" అన్నాడు హామీద్.

గిరిజకు తను అధఃపాతాళానికి జారిపోతున్నట్లు అనిపించి వణికిపోతోంది.

ఆమె హామీద్ రెండు భుజాలమీద చేతులువేసి "హామీద్, నువ్వే నన్ను రక్షించాలి. నిజంగా నేను బాస్‌ని మోసంచెయ్యలేదు" అంది.

ఆమె పూర్తిగా బెదిరిపోయిందని అతనికి అర్థమైంది.

"నేను చెప్తే బాస్ వింటాడా? నీకంటే నేను బాస్‌కి నమ్మకస్తుడినా?"

"హామీద్. నాకంతా తెలుసు. బాస్‌కి నువ్వంటే గురి. నన్ను ఎలాగైనా గట్టెక్కించాలి" అంటూ ఆమె కళ్ళు తుడుచుకుంటోంది.

హామీద్ ఆమె నడుంమీద చెయ్యేసి దగ్గరగా లాక్కుని "నా ప్రయత్నం నేను చేస్తాను" అన్నాడు నవ్వుతూ.

ఆమె అసహాయ స్థితిలో, దీనంగా చూస్తూ వుండిపోయింది.

"వదులు హామీద్ నేను స్నానంచేసి వస్తాను" అంది ఆమె పట్టు వదిలించుకుంటూ.

"గుడ్....నువ్వు స్నానం చేస్తూ వుంటే నాకు చూడాలని వుంది...." పకపక నవ్వుతూ ఆమె నైట్ గౌను విప్పదీసి నగ్న శరీరాన్ని కౌగలించుకుని బెడ్ మీదకు లాక్కెళ్ళాడు.

"హామీద్ ప్లీజ్! .... ఇప్పుడు కాదు...." ఆమె ప్రాధేయపడింది.

హామీద్ వినిపించుకోలేదు.

తన పశువాంఛ తీర్చుకుని ఆమెను ఎత్తుకెళ్ళి బాత్ రూమ్‌లో వదిలాడు.

తలుపులు తీసేవున్నాయి.

"నువ్విప్పుడు స్నానం చేస్తూ వుంటే నేను చూస్తూ వుంటాను" అన్నాడు.

షవర్ లోనుంచి నీళ్లు చిమ్ముతున్నాయి. ఆమెమీద పడి ముత్యాల్లా జారి నేలపైబడి అదృశ్యమైపోతున్నాయి.

ఆమె నగ్న శరీరం చూస్తూ ఆనందాన్ని అనుభవిస్తూ వున్న హామీద్ వున్నట్లుండి పులిలా మారిపోయాడు.

జేబులోనుంచి సైలెన్సర్ తీసి గురిపెట్టి కాల్చాడు. "మోసానికి శిక్ష చావే!" అన్నాడు కసిగా.

ఆమె విరిగిన బొమ్మలా నేలపై కూలిపోయింది.

బాత్ రూమ్ తలుపులు మూసి అతను పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ హోటల్లోనుంచి బైటపడ్డాడు.

7

రూమ్ నెంబర్ నూటనలభై మూడు తలుపు కొద్దిగా తెరుచుకుని వుంది.

అప్పుడు ఉదయం దాటింది.

బాయ్ రూమ్ తలుపు నెట్టాడు. లోపల ఎవరూ కన్పించలేదు. బాత్ రూమ్‌లోనుంచి నీళ్ళుపడుతున్న చప్పుడు వినిపిస్తోంది. ఆమె స్నానం చేస్తున్నదేమో అనుకుని వెళ్ళిపోయాడు.

అరగంట తర్వాత వచ్చాడు.

మళ్ళీ అదే చప్పుడు.

'మేడమ్ అంతసేపు స్నానం చేస్తుందా?' అనే అనుమానం మొలకెత్తింది అతని మనసులో.

మేనేజర్ దగ్గరకెళ్ళి తన అనుమానం వివరించాడు.

కాని అతను అనుమానించలేదు. కొందరు గంటలతరబడి నీళ్ళల్లో నానుతూ వుంటారు. వాళ్ళకి అదొక సరదా. డబ్బున్నవాళ్ళ సరదాలు రకరకాలుగా వుంటాయి. వాళ్ళ గురించి, అలవాట్ల గురించి అతనికి క్షుణ్ణంగా తెలుసు. అందుకే మొదట అనుమానం కలగలేదు.

మరొక గంట తర్వాత గూడా బాత్ రూమ్‌లో చప్పుడు వినిపిస్తూనేవుంది.

అప్పుడు టైమ్ పదకొండున్నర.

బాయ్ పేరు శంకర్. అతనికి కొంచెం ధైర్యం గూడా హెచ్చుగానే వుంది. తన అనుమాన నివృత్తి కోసం అతను బాత్ రూమ్ తలుపు తట్టాడు. లోపల బోల్టు వేసిలేదని గ్రహించాడు. నెమ్మదిగా తెరిచాడు. లోపల ట్యూబ్ లైటు కాంతిలో నగ్నంగా చచ్చి పడివున్న గిరిజను చూడగానే వళ్ళు జలదరించింది. గుండె అదిరింది. ఒక్క పరుగున మేనేజర్ దగ్గరికి వెళ్ళి చెప్పాడు.

మేనేజర్ అదిరిపడి పరుగుతీశాడు.

హోటల్లో కలకలం చెలరేగింది. హోటల్లో బాయ్‌లు, రెస్టారెంట్లో సప్లయిర్స్ నూటనలభైమూడు రూమ్‌లోకి పరుగెత్తారు. హోటల్ రూమ్‌లో వున్న కష్టమర్స్ గదిముందు మూగారు. కొందరు ఆడవాళ్ళు భయంతో హడలిపోతూ తమ రూమ్ ఖాళీచేసి వెళ్ళిపోదామని భర్తలతో మాట్లాడారు.

ఇంతలో పోలీస్ బలగం వచ్చింది. గదిలో వున్న వాళ్ళందర్నీ పంపించివేసి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. క్రైంబ్రాంచి ఇన్స్పెక్టర్ అజీజ్ పరిశోధన మొదలు పెట్టాడు.

విజిటర్స్ రిజిష్టర్లో ఆమె పేరు పి. గిరిజ, సేల్స్

రిప్రజెంటెటివ్, రోజా ప్రొడక్ట్స్, బొంబాయి అడ్రస్ వుంది.

ఆమె రూమ్‌లో చేరి వారం దాటింది. ఆమె కోసం ప్రొద్దున్న ఒక వ్యక్తి వచ్చినట్లుగా టీ తెచ్చి యిచ్చిన బాయ్ శంకర్ చెప్పాడు. రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో ఆమె ఒక యువకుడితోపాటు టాక్సీలో వచ్చినట్లు అతను రాత్రి ఆమెతోపాటు డిన్నర్ చేసినట్లు రుజువైంది.

ఆ ఇద్దరు మగవాళ్ళని మళ్ళీచూస్తే గుర్తుపట్టగలమని వాళ్ళు చెప్పారు.

రివాల్వార్‌తో కాల్చి చంపినట్లు స్పష్టంగా తెలుస్తూనే వుంది.

ఆమె శవాన్ని పోస్టుమార్టమ్ రిపోర్టుకోసం పంపి రోజా ప్రొడక్ట్స్, బొంబాయివారికి ఆమె హత్యచేయ బడిందని టెలిగ్రాం పంపారు.

మర్నాడు రోజా ప్రొడక్ట్సునుంచి జవాబు వచ్చింది. గిరిజ అనే అమ్మాయి సంవత్సరం క్రితమే తమ కంపెనీ నుంచి మానుకొన్నదనీ, ఆమె ఇంటి అడ్రస్‌లో వున్న గిరిజ తల్లికి ఈ విషయం తెలియజేశామనీ, ఆమె బయల్దేరి వస్తున్నదనీ అందులోవుంది.

తులశమ్మ గోడుగోడున ఏడుస్తూ వచ్చింది.

రోజా ప్రొడక్ట్స్‌లో గిరిజ పని మానేసిందనే సంగతి తల్లికి తెలియదు. ఆ విషయం విని ఆమె ఆశ్చర్య పోయింది. మరి ఏ కంపెనీలో పనిచేస్తున్నాదో, డబ్బు ఎలా సంపాదిస్తున్నదో అర్థంకాలేదు.

గిరిజ హైదరాబాద్ వెళ్ళిన తర్వాత ఎవడో రౌడీ తమ ఇంటికి వచ్చి దౌర్జన్యం చేశాడనీ సూట్‌కేస్ గురించి

అడిగాడనీ తులశమ్మ పోలీసులకు చెప్పింది. ఆ రౌడీయే తన కూతుర్ని పొట్టన పెట్టుకుని వుంటాడని ఆమె తన అనుమానం వ్యక్తం చేసింది. అయితే గిరిజ కోసం వచ్చిన యువకులు ఎత్తుగా ట్రిమ్‌గా వుంటారని హోటల్ స్టాఫ్ చెప్తున్నారు. తులశమ్మ చెప్పే రౌడీ పొట్టిగా లావుగా, భూతంలా వుంటాడు. కాబట్టి గిరిజను చంపిన వ్యక్తి తులశమ్మ చెప్పే రౌడీకాదని తేలిపోతోంది.

రోజా ప్రొడక్ట్సులో పనిచేస్తున్న గిరిజ ఆ ఉద్యోగం మానేసి స్మగ్లర్స్ గ్యాంగులో చేరివుంటుందనీ విలువైన వస్తువులుగల సూట్ కేస్ విషయంలో ఈ హత్య జరిగిందనే నిర్ణయానికి వచ్చారు పోలీసులు.

గిరిజ శవాన్ని ఆమె తల్లికి అప్పగించారు. కూతురు శవాన్ని అక్కడే దహనం చేయించి తను బొంబాయి వెళ్ళిపోయింది తులశమ్మ.

8

"ఏరా కిషోర్! ఈ రోజైనా సీటు రిజర్వు చేయిస్తావా లేదా?" అని అడిగింది లావణ్య తమ్ముడ్ని.

"హూఁ....చూద్దాంలే" అన్నాడు కిశోర్ డ్రెస్ చేసుకుంటూ పరధ్యానంగా.

"ఈ ఒక్కరోజు చూస్తాను. రేపు నేనే స్టేషన్ కెళ్ళి రిజర్వు చేయించుకుని వస్తాను" అంది లావణ్య.

"అలాగేలే...." నవ్వుతూ అన్నాడు కిశోర్.

"ఎన్నాళ్ళయింది నేను వచ్చి?"

"ఏం నెలలయిందా? సంవత్సరాలయిందా? పట్టుమని పదిరోజులు కాలేదు. అప్పుడే బావమీద గాలి మళ్ళింది కాబోలు" కొంటెగా చూస్తూ అడిగాడు.

"ఏడ్చావ్ లే! ఆయన భోజనానికి ఇబ్బంది. అక్కడ

హోటళ్ళలో అన్నం దొరకదు. తెలుసా నీకు?"

"ఆఁ.... నాకంతా తెలుసు!" అన్నాడు కిశోర్.

ఇంతలో బాయ్ సైకిల్ మీద వచ్చి పేపరు వాకిట్లోకి విసిరేసిపోయాడు.

లావణ్య పేపరు తిరగేస్తూ కూర్చుంది. అందులో గిరిజ అనే అమ్మాయి హేమంత్ ఇంటర్నేషనల్ హోటల్లో హత్య చేయబడిన సంగతి వివరంగా పడింది. బాత్ రూమ్‌లో చచ్చిపడివున్న స్థితిలో హోటల్ బాయ్ చూసి మేనేజర్‌కి చెప్పగా ఆ సంగతి వెలుగులోకి వచ్చిన సంగతి వుంది.

"కిశోర్!...." గట్టిగా పిలిచింది లావణ్య.

"అక్కా- ఏమిటీ?"

"మొన్న నేను బొంబేనుంచి వస్తుంటే పరిచయం అయిందన్నాను చూడు గిరిజ."

"వూఁ...."

"ఆ అమ్మాయిని ఎవరో మర్డర్ చేశారట."

"ఎక్కడ?"

"హేమంత ఇంటర్నేషనల్ హోటల్లోనట. ఇందులో వేశారు" అంటూ పేపరు కిశోర్‌కి అందించింది.

"పాపం .... ఎవరు చేశారో దుర్మార్గులు. ఎంత అందమైన మనిషి? చూడ్డానికి రెండు కళ్ళూ చాలవు. అంత బాగుంటుంది. చంపడానికి చేతులు ఎలా వచ్చాయో!" లావణ్య గిరిజపై సానుభూతి చూపిస్తూ అంది.

"మిజరబుల్ డెత్" అన్నాడు కిశోర్ అదంతా చదివి.

"కిశోర్ మనం ఒకపని చేస్తే!"

"ఏమిటి?"

"గిరిజ కోసం వాళ్ళ బంధువులు ఎవరో వస్తారుగా!"

"అవును. వస్తే?"

"ఆమె సూట్ కేస్ మన దగ్గర వుంది గదా అది వాళ్ళకి ఇచ్చేద్దాం."

"గుడ్ ఐడియా!"

"ఆమె బంధువులు ఎవరైనా వుంటే యెక్కడున్నారో తెలుసుకుని రా! అంతేగాని ఆమె సూట్ కేస్ మన దగ్గరవుందని చెప్పకు. చెప్తే అది మేం అంద జేస్తామని తీసుకుంటారు. అది వాళ్ళకు చేరుతుందో లేదో మనకు తెలీదు" అంది లావణ్య.

"అలాగేలే. నాకామాత్రం తెలీదా?" అంటూ కిశోర్ బయల్దేరాడు.

క్రైం బ్రాంచి ఇన్స్పెక్టర్ అజీజ్ ని కలుసుకున్నాడు కిశోర్.

"సార్! కొంచెం ఇన్ఫర్మేషన్ కావాలి" రిక్వెస్టు చేశాడు కిశోర్.

"ఏ విషయంలో?"

"శ్రీమంత ఇంటర్నేషనల్ హోటల్లో మర్డర్ చేయబడిన గిరిజ అనే అమ్మాయి విషయంలో."

ఇన్స్పెక్టర్ ఆ మాట వినగానే "అలాగా....వచ్చి కూర్చో" అని కుర్చీ చూపించాడు.

కిశోర్ కూర్చుని "థాంక్స్" అన్నాడు.

"ఇప్పుడు చెప్పు! ఏం కావాలి? గిరిజ నీకు తెలుసా?"

"గిరిజ నాకు తెలీదు సార్! మా అక్కకు తెలుసట. ఆమెని మర్డర్ చేశారని పేపర్ లో చూచి చాలా బాధ పడింది. ఆమె తాలూకు బంధువులెవరైనా వస్తే తెలుసుకునిరమ్మని నన్ను పంపింది" అన్నాడు కిశోర్.

"మీ అక్క పేరేమిటి?"

"లావణ్య."

"ఏం చేస్తుంటుంది?"

"మా బావ బొంబేలో జాబ్ చేస్తున్నాడు. అక్కడే వుంటుంది."

"ఏమిటీ బొంబేలోనా?"

"యస్సార్."

"ఐతే మీ అక్కకు, గిరిజ బొంబేలో పరిచయం వుండివుంటుంటుంది."

"అవును సార్!"

"సారీ! మిష్టర్. నిన్ననే గిరిజ తల్లి ఆమె శవాన్ని అంత్యక్రియలు జరిపించి తిరిగి బొంబే వెళ్ళిపోయింది."

"అలాగా! ఇక నేను సెలవుతీసుకుంటాను సార్!" అన్నాడు కిశోర్.

"జెస్ట్ మినిట్" అంటూ ఇన్స్పెక్టర్ ఎవరికో ఫోన్ చేశాడు.

పది నముషాలు వెయిట్ చేశాక "నేను వెళ్తాను సార్!" అన్నాడు కిశోర్.

"కూర్చో పనుంది నీతో" అన్నాడు.

"నాతో పనా?" ఆశ్చర్యపోతూ అడిగాడు కిశోర్.

"అవును."

"ఏం పని సార్?"

"గిరిజ మర్డర్ జరిగిన కేసులో ఇద్దరు యువకులు అనుమానితుల జాబితాలో వున్నారు. ఆ ఇద్దర్లో నువ్వొకడివి ఎందుకు కాకూడదు?" సీరియస్ గా అన్నాడు ఇన్స్పెక్టర్.

ప్రక్కనే బాంబు పేలినట్లు అదిరిపడి కుర్చీలోనుంచి

లేచిపోయి "సార్!.... నాకేం తెలియదు" అన్నాడు వణికిపోతూ.

"కూర్చో ముందు" కఠినంగా అన్నాడు ఇన్స్పెక్టర్.

బొమ్మలా కూర్చున్నాడు కిషోర్.

"నీకు ఏం తెలుసో? ఏం తెలియదో కాసేపటికి తెలుస్తుంది."

కిశోర్ కి ముచ్చెమటలు పోశాయి. 'ఇదెక్కడి గొడవరా బాబూ! అనవసరంగా వచ్చి పోలీస్ స్టేషన్ లో ఇరుక్కున్నాను. కొంపతీసి మర్డర్ కేసు పెట్టరు గదా' అనుకున్నాడు హడిలిపోతూ.

నేరస్తులు దొరకనప్పుడు ఎవడో ఒకడ్ని అందులో ఇరికించి కేసులు పెడతారని పోలీసుల గురించి స్నేహితులు చెప్పుకునేటప్పుడు విన్నాడు. అలా ఎలా జరుగుతుందో అతనికి అర్థమయ్యేదికాదు. ఇప్పుడు అనుభవంలోకి వచ్చింది. గిరిజ పేరు ఎత్తేసరికి తనను అనుమానితుల జాబితాలో పడేశాడు. ఏం జరుగుతుందో ఏమో వణికి పోసాగాడు కిశోర్.

స్టేషన్ బైట ఆటోరిక్షా ఆగింది.

అందులోనుంచి 'హేమంత ఇంటర్నేషనల్' అని వున్న యూనిఫారమ్‌లో వున్న ఇద్దరు బాయ్‌లు దిగారు. వచ్చి ఇన్స్పెక్టర్ కి విష్ చేసి నిల్చున్నారు. ఇన్స్పెక్టర్ వాళ్ళకి కిశోర్ ని చూపించాడు. వాళ్ళు కిశోర్ వంక పరీక్షగా చూసి "ఇతను కాదు సార్!" అని చెప్పారు.

కిశోర్ 'హమ్మయ్య' అనుకుని నిట్టూర్చాడు.

"యూ కెన్ గో మిస్టర్" అన్నాడు ఇన్స్పెక్టర్.

కిశోర్ బోనులోనుంచి బైటపడిన పులిపిల్లిలా పరుగు తీశాడు.

లావణ్య బొంబాయి లోకల్ ట్రెయిన్‌లో ప్రయాణం చేస్తోంది. అంతకుముందు రెండురోజుల క్రితం లోకల్ ట్రెయిన్‌లో ఒక యువతిని మర్డర్ చేసి ఆమె నగలు దొంగిలించారు. కంపార్టుమెంట్‌లో వున్న ఆడవాళ్ళలో మర్డర్ తాలూకు టాకివ్ నలుగుతోంది.

"ఏమిటో అసలు ఆడవాళ్ళకి సేఫ్టీ లేకుండా పోతోంది.

"మళ్ళీ పుణ్యభూమి అనీ, పురాణ భూమి అనీ పెద్ద పేరు. జరిగేవన్నీ చూస్తుంటే రొన్నాళ్ళకి మనం రోడ్డు మీద నడవగలమా? అనిపిస్తోంది" అంది ఒకామె.

"మొన్న గిరిజను చూడండి. రైల్లోనే చంపేసి నగలు దోచుకున్నారు. ఎంత దారుణమో చూడండి. నగలు దోచుకుంది చాలక చంపడం ఎంత అన్యాయమో. మానవత్వం నశించిపోతోంది" అంది ఒకావిడ.

లావణ్య వులిక్కిపడి "గిరిజ ఎవరు?" అంది.

"రైల్లో చంపేసిన అమ్మాయి పేరు గిరిజ."

"అలాగా! నెల క్రితం గిరిజ అనే అమ్మాయిని హైదరాబాద్‌లో ఒక హోటల్ రూమ్‌లో బాత్‌రూమ్‌లో చంపేశారు. అది గుర్తొచ్చింది. ఆమె పేరు కూడా గిరిజే!"

"ఇలాంటివి దేశంలో ఎన్నో జరుగుతున్నాయి. అసలు పేపర్లో 'ఈ రోజు మానభంగాలు, ఈ రోజు దోపిడీలు ఈ రోజు హత్యలు' అని శీర్షికలు పెడితే సరిపోతుంది" అంది మరొకామె.

"అంతే మరి. అవి జరగని రోజు ఎక్కడుంది?"

"అవుననుకోండి. నెల్రకితం గిరిజ మర్డర్ జరిగిందిగదా! ఆమె నాతో పాటు బొంబేనుంచి సికింద్రాబాద్ ట్రెయిన్‌లో పూనావరకూ ప్రయాణం చేసింది. ఆమె పూనాలో ఒక సూట్‌కేసు నా దగ్గర వుంచి ఇప్పుడే వస్తానని ఎవరో కుర్రాడితో మాట్లాడానికి వెళ్ళింది. అంతే తిరిగిరాలేదు. ఆ సూట్‌కేసు నేను దేవుడా అని మోసుకెళ్ళాను. పదిరోజుల తర్వాత చూస్తే ఆమెను హోటల్లో చంపేశారని పేపర్లో పడింది" లావణ్య చెప్పుకొచ్చింది.

"ఆ సూట్‌కేసులో ఏమున్నాయి?"

"ఆవిడ రోజా ప్రొడక్ట్సులో సేల్స్‌రిప్రజెంటెటివ్‌గా పనిచేస్తోందని చెప్పింది. అందులో వున్నాయి కుంకుమ భరిణలు. అవి ఆమెకు చేర్చాలని ట్రై చేశాను. కుదర్లేదు" అంది లావణ్య.

లోకల్ ట్రెయిన్ దిగి లావణ్య షాపింగ్ చేసి ఫ్లాట్‌కి వెళుతూంది.

చీకటిపడింది.

ఫ్లాట్‌కి కొంచెం దూరంలోవున్న స్ట్రీట్ లైట్ వెలగడంలేదు. రోజూ వెలుగుతూనే వుంది. ఈ రోజు ఎందుకు వెలగడంలేదు, అనుకుంటూనే లావణ్య పర ధ్యానంగా అడుగులు వేస్తున్నది.

ఆ చీకట్లో నల్లటి అంబాసిడర్ రోడ్డు ప్రక్కన ఆగి వున్నది. దూరంనుంచి అది ఆమెకు కన్పించలేదు.

"లావణ్యా!" ఎవరో పిల్చిన కేక విని ఆమె ఆగి పోయింది.

ఎవరూ కన్పించలేదు.

ఇద్దరు మనుష్యులు లావణ్యను పట్టుకున్నారు. ఒకడు

ఆమె నోరు నొక్కిపెట్టాడు. రెండోవాడు ఆమెను అమాంతం పైకెత్తి కారులో పడేశాడు. కారు కదిలింది. లావణ్య భయంతో వణికిపోతూ గింజుకుంది. కాని లాభం లేకపోయింది. వాళ్ళ వుక్కు హస్తాలనుంచి తప్పించుకోలేకపోయింది.

10

గదంతా చీకటిగా వుంది.

లావణ్యను నిలబెట్టి స్తంభానికి కట్టేశారు.

ఆమెకు టైమ్ ఎంతయిందో తెలియడంలేదు. దాహంతో గొంతు ఎండుకుపోతోంది. నిల్చుని నిల్చుని కాళ్ళు పీక్కుపోతున్నాయి. కూర్చోవడానికి వీల్లేదు. త్రాళ్ళకు శరీరం ఒత్తుకుపోయి మంటలు పుడుతున్నాయి.

ఏడ్చి ఏడ్చి ఆమెలో ఓపిక నశించిపోయింది. వాళ్ళెవరో? తనను ఎందుకు బంధించారో ఆమెకు అర్థం కావడంలేదు. ఆ మధ్య పేపర్లో ఆడవాళ్ళను ఎత్తుకుపోయి బలవంతంగా వ్యభిచారం చేయించే ముఠా గురించి ఆమె చదివింది. ఒకవేళ వీళ్ళు ఆ ముఠావాళ్ళా? తనను బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి దించుతారా?

అది తల్చుకుంటేనే ఆమెకు కంపరంగా వుంది.

గదిలో లైటు వెలిగింది.

తలుపులు తెరుచుకున్నాయి.

నలుగురు మగాళ్ళు గదిలోకి వచ్చారు.

లావణ్య భయంభయంగా చూసింది. ఆమె భయం చూసి "భయపడకు. నీకు ఏమీ ప్రమాదంలేదు. మేము చెప్పినట్లు చెయ్యి. నిజం చెప్పు చాలు. మోసం చెయ్యడానికి ప్రయత్నిస్తే నీ ప్రాణానికే ముప్పు" అన్నాడు ఇన్సాఫ్.

"నన్ను ఏమీ చెయ్యకండి. మీకు నమస్కారం చేస్తాను" ఏడ్చింది లావణ్య!

"నోర్ముయ్! అనవసరంగా ఏడవకు" దబాయించాడు ఇన్నాఫ్.

లావణ్య కట్లు విప్పారు. ఒకడు కుర్చీ తెచ్చి వేశాడు. ఆమె మంచినీళ్ళు అడిగింది. మరొకడు నీళ్ళు ఇచ్చాడు.

"నీ పేరు లావణ్య కదూ?"

తల వూపింది.

"గిరిజ నీతోబాటు బొంబేనుంచి పూనా వరకూ ప్రయాణం చేసింది. పూనాలో దిగిపోయింది. దిగిపోతూ నీకొక సూట్ కేస్ ఇచ్చింది. అవునా!"

"అవును."

"అచ్ఛా! జరిగిందంతా చెప్పు."

లావణ్య జరిగిందంతా చెప్పింది.

"ఆ సూట్ కేస్ ఇప్పుడు ఎక్కడుంది?"

"మా అమ్మగారింట్లో."

"హైదరాబాదేగా!"

"అవును."

"వెరీగుడ్. ఆ సూట్ కేస్ మాకు తెచ్చి అప్పగించాలి. అలా జరక్కపోతే నీ ప్రాణాలు నీకు దక్కవు."

"లేదు.... లేదు.... అది తెచ్చి మీకు ఇచ్చేస్తాను. నన్ను వదలండి" అంది లావణ్య.

"నిన్ను వదిలే ప్రసక్తి లేదు. ఇప్పుడు మనం హైదరాబాద్ ప్రయాణం చేస్తాం. మీ ఇంట్లోకెళ్ళి సూట్ కేస్ తెచ్చి ఇవ్వాలి. మా గురించి ఎవరికీ ఏమీ చెప్పకూడదు. మీ ఇంట్లో తల్లిదండ్రులకు మీవారి స్నేహితులమని నచ్చచెప్పాలి. ఇందులో ఏ మాత్రం

పొరపాటు జరిగినా దాని ఫలితం తీవ్రంగా వుంటుంది" ఇన్స్పెక్టర్ హెచ్చరిక చేశాడు.

వెంటనే కారు సిద్ధం చేశారు.

11

కారులో లావణ్య పుట్టింటికి వెళ్లారు ఇన్స్పెక్టర్ ముఠా.

లావణ్య ఒంటరిగా వచ్చినందుకు అంతా ఆశ్చర్య పోయారు. ఆమె వెంట నలుగురు మగాళ్ళు వుండడం చూసి వాళ్ళకి మతిపోయింది.

"ఒరేయ్ కిశోర్, ఆ సూట్ కేస్ తెచ్చి ఇవ్వు" అంది లావణ్య కంగారుగా.

"ఎవరు వీళ్ళు?" ఆశ్చర్యంగా అడిగాడు కిశోర్.'

"ఏమిటమ్మా ఇంత అర్జెంటుగా వచ్చావ్?" అని తండ్రి ప్రశ్నించాడు.

"అదే నాన్నా! నా ఫ్రెండ్ గిరిజవాళ్ళ బంధువులు వీళ్ళు. మీ అల్లుడికి కూడా స్నేహితులే. వాళ్ళ సూట్ కేస్ ఇచ్చేద్దామని పిల్చుకొచ్చాను" అంది లావణ్య.

ఆమె తండ్రి వాళ్ళని కూర్చోమని మర్యాద చేశాడు. తల్లి టీ తయారుచేయడానికి కిచెన్ లోకి వెళ్ళింది.

కిశోర్ సూట్ కేస్ తెచ్చి ఇచ్చాడు.

లావణ్య అందుకుని అది ఖాళీగా వుండడం గమనించి "ఇందులో కుంకుమ భరిణలు ఏమైనాయి?" అంది కంగారుగా.

"అమ్మేశానక్కా! ఏం చేసుకుంటాం అవన్నీ?" అన్నాడు కిశోర్.

"ఎవరికి అమ్మేశావు?"

"జయా ఫ్యాన్సీ స్టోర్స వాళ్ళకి."

"ఎందుకు అమ్మావు?" కోపంగా అడిగాడు ఇన్నాఫ్.

"అందులో సరుకుపాడై పోతుందని అమ్మేశాను. వందరూపాయలు వచ్చాయి. కావాలంటే ఇచ్చేస్తాను" అన్నాడు కిశోర్.

"ఆ కొట్టు ఎక్కడుందో చూపించు!" అన్నాడు ఇన్నాఫ్.

"పదండి చూపిస్తాను" అన్నాడు కిశోర్.

వాళ్లు కిశోర్‌ని కారులో యెక్కించుకుని జయా ఫ్యాన్సీ స్టోర్‌కి వెళ్లారు.

అప్పుడే కొట్టు తీశారు. ఒక కుర్రాడు కొట్టు ఊడుస్తున్నాడు. మరొక కుర్రాడు షో కేసు అద్దాలను తుడుస్తున్నాడు.

తన కొట్టుముందు కారు ఆగడం చూసి ప్రొప్రయిటర్ ముఖం వికసించింది. ప్రొద్దున్నే బోణీ బేరం మంచిదే తగిలిందని మురిసిపోయాడు.

"ఆయియే సాబ్!" అంటూ ఆహ్వానించాడు కారు దిగిన గూండా మూతాని.

"రత్నంగారూ మీకు నాలుగు రోజుల క్రితం రోజా ప్రొడక్ట్స్ కుంకుమ భరిణాలు అమ్మాను గుర్తుందా?" అన్నాడు కిశోర్.

"గుర్తుంది. డబ్బు ఇచ్చేశానుగా."

"ఇచ్చారు. ఆ భరిణలు మాకే కావాలి ఇప్పుడు" అన్నాడు కిశోర్.

"సారీ! నిన్న సాయంకాలమే వాటిని మొత్తం కొనుక్కుపోయారు. వాళ్ళింట్లో ఏదో పేరంటంలో పంచడానికని. అవేకాక వేరే కంపెనీవి కూడా తీసుకుపోయారు" అన్నాడు ఫ్యాన్సీస్టోర్ అతను.

ఇన్స్పెక్టర్ ముఖం నల్లబడిపోయింది. వాళ్ళంతా ముఖాలు చూసుకున్నారు నీరసంగా.

"నువ్వు చెప్పేది నిజమేనా?" అన్నాడు ఇన్స్పెక్టర్ కోపంగా.

"భలేవారే! బేరంవస్తే అమ్ముకోక దాచుకుంటానా! కావాలంటే చూసుకోండి" అంటూ కుంకుమ భరిణలు వున్న అర చూపించాడు. అది ఖాళీగా వుంది.

"ఎవరు కొన్నారు వాటిని?"

"యెవరో సార్! రోజూ కొన్ని వందలమంది వచ్చి వెళ్తూవుంటారు. యెందరని గుర్తుంటారు?" నవ్వాడు యజమాని.

అతను నిజాయితీగానే చెప్తున్నాడనిపించింది. అతని మాటలు నమ్మకుండా వుండడానికి ఆస్కారం కనిపించ లేదు.

"వీడి సంగతి తర్వాత చూద్దాం. ఒకవేళ వాటిలో వున్న సరుకు కనిపెట్టి వీడే దాచాడేమో?"

ఒకడు ఇన్స్పెక్టర్ చెవిలో గుసగుసలాడాడు.

ఇన్స్పెక్టర్ కసిగా తల వూపి "బాద్ మేదేఖింగే...." అంటూ కోపంగా వెళ్ళిపోయి కారెక్కాడు.

కారు కదిలింది.

తనని తీసుకొచ్చి అక్కడే వదిలేసిపోతున్న వాళ్ళని చూసి కిశోర్ విస్తుపోయాడు. ఆ కుంకుమ భరిణలగురించి యెందుకలా కంగారుపడుతున్నారో అతనికి అర్థంకావాలేదు. కొంపతీసి వాటిలో విలువైనవి ఏవైనా దాచారా?

కిశోర్ బుర్ర తిరిగిపోయింది.

12

సేట్ మోహన్‌లాల్ ఆ వీధిలో ఐశ్వర్యవంతుడని ఎవరికైనా తెలుస్తుంది మూడంతస్తుల అతని ఆధునిక భవనం చూస్తే!

తన సంపద ప్రదర్శించడానికి అతను ఎక్కువ కుతూహలం చూపిస్తూ వుంటాడు. దీపావళి, దసరా పండుగల భారీ ఎత్తున చేస్తూ పెళ్ళి జరిపినట్లు హైరానపడుతుంటాడు. ఇంట్లో ఏ చిన్న ఫంక్షనయినా గొప్పగా జరిపించి తృప్తిపడతాడు.

మోహన్‌లాల్ పెద్దకొడుకు కూతురు పెద్దమనిషి అయ్యింది. ఆ వీధిలో ఆడవాళ్ళందర్నీ పేరంటానికి పిలిచారు. వచ్చిన వాళ్ళకి స్వీట్స్, పండు తాంబూలం కాకుండా కుంకుమ భరిణలు కూడా పంచిపెట్టారు.

పేరంటానికి వచ్చినవాళ్ళంతా సితిపరులే. మధ్య తరగతి మహిళలు తక్కువ. ఎక్కువ అధికారుల భార్యలు, లక్షాధికారుల అర్ధాంగులు.

ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ భార్య సుమిత్ర కూడా పేరంటానికి వెళ్ళి వచ్చింది. కుంకుమ భరిణ డ్రాయరు మీద పెట్టి బెడ్‌రూమ్‌లో చీర మార్చుకుంటోంది. ఆ సమయంలో ఆమె కూతురు కొడుకు రెండేళ్ళవాడు బాబీ హాల్లోకి వచ్చాడు. డ్రాయరుమీద కనిపిస్తున్న భరిణ వాడిని ఆకర్షించింది. దాన్ని అందుకోవాలని వాడు ప్రయత్నించాడు. ఆ ప్రయత్నంలో ఆ భరిణ క్రిందపడి కుంకుమ అంతా నేలపాలైంది. చప్పుడు విని సుమిత్ర హాల్లోకి వచ్చింది.

బాబీ బిక్క ముఖం వేసుకుని క్రింద ఎర్రగా పరుచుకున్న కుంకుమ వైపు చూస్తూ నిల్చున్నాడు.

అమ్మమ్మని చూసి తప్పుచేసినందుకు కొడుతుందేమోనని భయపడ్డాడు.

ఆ ఎర్రటి కుంకుమ మధ్యలో కాంతులీనుతున్న రాయి చూసి ఆమె ఆశ్చర్యపోయింది. తీసి పరీక్షగా చూసింది. అది విలువైన వజ్రం.

ఇంతలో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వచ్చాడు.

"ఏమిటిది?" అన్నాడు.

"మోహన్‌లాల్ గారింటికి పేరంటానికి వెళ్ళాను. చూశారా వాళ్ళ గొప్పతనం. కుంకుమ భరిణలో పెట్టి వజ్రాలు పంచిపెట్టారు" అంది సుమిత్ర.

శ్రీనివాస్ ఆ మాట విని ఆశ్చర్యచకితుడయ్యాడు.

"యేమిటీ?" అంటూ వచ్చి వజ్రం పట్టుకుని చూశాడు.

నిజమే. అది విలువైన వజ్రం.

అతని ఆలోచనలు పలువిధాలుగా పోతున్నాయి. యెంత డబ్బున్నవాడైతే మటుకూ పేరంటానికి పిలిచిన వాళ్ళకి వజ్రాలు పంచుతాడా?

అందరికీ పంచాడా? లేక తన భార్యకి మాత్రమేనా?

"కుంకుమ భరిణలు అందరికీ పంచారా లేక నీకు మాత్రమేనా?" ప్రశ్నించాడు శ్రీనివాస్ భార్యని.

"భలేవారే! వచ్చిన వాళ్ళందరికీ ఇలాంటివే ఇచ్చారు. నాకు మాత్రమే యెందుకు ఇస్తారు? నా గొప్పతన మేమిటి?" అంది సుమిత్ర నవ్వుతూ.

ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ టెలిఫోన్ రిసీవరెత్తి మోహన్‌లాల్‌కు డైల్ చేశాడు.

"హల్లో! మోహన్‌లాల్ స్పీకింగ్ ప్లీజ్!"

"ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్పీకింగ్!"

"నమస్తే ఇన్‌స్పెక్టర్ సాబ్!"

"నమస్తే! శేట్ జీ!"

"బోలో సాబ్!"

"శేఠ్ జీ మీరు ఈ విధంగా చెయ్యడం ఏమీ బాగాలేదు" కఠినంగా వుంది ఇన్‌స్పెక్టర్ గొంతు.

"ఏమిటి సాబ్?"

"మీరు చెప్పిన కేసు వదిలేదిలేదు. ఆ సంగతి మీకు చెప్పాను. మీ ఆఫర్ తిరస్కరించాను. కాని ఇప్పుడు పేరంటం పేరుతో పిలిచి నా భార్య ద్వారా లంచం ఇవ్వడాన్ని చూస్తే మీకింకా ఆశవున్నట్లు వుంది."

"ఏమిటి సాబ్ మీరనేది?"

"అవును శేట్. మీరు కుంకుమ భరిణలో పెట్టిపంపిన వజ్రం గుర్తులేదా?"

"ఏమిటీ నేను మీకు వజ్రం పంపానా?"

"యస్! బుకాయించకండి. ఇటువంటి పనులు ముందెప్పుడూ చెయ్యకండి ప్లీజ్! ఆ వజ్రం తిరిగి పంపిస్తున్నాను. ఆ కేసు గురించి ఇక మర్చిపోండి. అది కోర్టులో పరిష్కారం అవుతుంది." అని ఇన్‌స్పెక్టర్ రిసీవర్ పెట్టేశాడు.

మోహన్‌లాల్‌కి మతిపోతోంది. అతనికి జరిగిన కథ కొంచెం కొంచెంగా మబ్బు విడినట్లు అర్థమౌతున్నది.

జిగ్రీ వజ్రాలు దొంగిలించి, గిరిజ ద్వారా మోహన్‌లాల్‌కి పంపాడు. మోహన్‌లాల్ ఆ దొంగసరుకు కొని జిగ్రీకి డబ్బు పంపేవాడు. అది చిరకాలంగా జరుగుతున్నదే.

కాని ఈసారి కథ అడ్డంతిరిగింది. కుంకుమ భరిణలున్న సూట్ కేస్ గిరిజ పొరపాటువల్ల స్థానభ్రంశమై ఆమె ప్రాణాలు తీశాయి. వాటికోసం ప్రయత్నించిన ఇన్స్పెక్టర్ మూతాకు ఆశాభంగం జరిగింది. వాటిలో దాచిన వజ్రాలు మోహన్ లాల్ ఇంటికి చేరి కూడా దక్కలేదు. ప్రాప్తం వున్న వాళ్ళకి దక్కాయి. మోహన్ లాల్ కి దక్కింది ఇన్స్పెక్టర్ త్రిప్పిపంపిన ఒక్క వజ్రం మాత్రమే.

—: ఐ పో యి ం ది: —